
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 15 । సెప్టెంబర్ । 2024



సోమశిలలో 49.476 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో శనివారం సాయంత్రానికి 49.476 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు ప్రాంతాల నుంచి 15,200 క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.75,780
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1గ్రా)	రూ.6,865
3శాతం జీఎస్టీతో	రూ.7,071
నవర (8 గ్రా)	రూ.56,568

గరిష్టం/కనిష్టం
37.6 /29.0

వాతావరణం

జిల్లాలో వాతావరణం ఆదివారం పొడిగానే ఉంటుందని ఆ శాఖ అధికారులు తెలిపారు. శనివారం గాలిలో తేమ 44 శాతంగా నమోదైంది.

న్యూస్‌రీల్

17 నుంచి జిల్లా అండర్-19 క్రీడా జట్ల ఎంపికలు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): ఉమ్మడి నెల్లూరు జిల్లా అండర్-19 స్కూల్ గేమ్స్ క్రీడా జట్ల ఎంపికలను ఈనెల 17వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు అండర్-19 జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 17న ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బ్యాడ్మింటన్, ఫెన్సింగ్, మల్లయుద్ధం క్రీడా పోటీలు, 18న ఫుట్‌బాల్, జూడో, టేబుల్ టెన్నిస్, సైక్లింగ్, బాక్సింగ్, జిమ్నాస్టిక్ పోటీలను, 19న ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తామన్నారు. ఇతర వివరాలకు 9704827095 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

పోలీసు కస్టడీకి మేయర్ భర్త జయవర్ధన్

నెల్లూరు సిటీ: నగర పాలకసంస్థ గత కమిషనర్ సంతకాలను ఫోర్జరీ చేసిన కేసులో నగర మేయర్ భర్త జయవర్ధన్‌ను దర్గామిట్ట పోలీసులు శనివారం కస్టడీకి తీసుకున్నారు. నగర డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి నేతృత్వంలో అతనిని కస్టడీకి తీసుకున్నారు. సంతకాల ఫోర్జరీ కేసులో జిల్లా కారాగారంలో జయవర్ధన్ రిమాండ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనాలుగు రోజులు పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ కోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జయవర్ధన్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఫోర్జరీ కేసుకు సంబంధించి వివిధ కోణాల్లో విచారించనున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని



బాధితురాలికి చెక్కును అందజేస్తున్న న్యాయమూర్తులు యామిని, తేజోవతి

నెల్లూరు (లీగల్): లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం జరుగుతుందని న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి యామిని పేర్కొన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవా భవన్‌లో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కక్షిదారులు రాజీపడి వస్తే లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం అందిస్తామన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించిన కేసులకు అప్పీలు ఉండదన్నారు. అనంతరం కేసులలోని బాధితులకు పరిహారం చెక్‌ను అందజేశారు. నెల్లూరు కోర్టుల్లో జరిగిన లోక్ అదాలత్‌కు ప్రత్యేకంగా 6 బెంచ్‌లను ఏర్పాటు చేశారు. న్యాయమూర్తులు తేజోవతి, కరుణ కుమార్, భరద్వాజ, శారద రెడ్డి, లావణ్య, వినోద్, ప్రిసైడింగ్ అధికారులుగా వ్యవహరించి 8323 కేసులను పరిష్కరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వాణి పర్యవేక్షణలో జరిగిన లోక్ అదాలత్‌లో పోలీస్, బ్యాంక్, ఇన్సూరెన్స్ అధికారులు పాల్గొన్నారు.

పురుగులు పట్టి పాడైన రేషన్ బియ్యం

- గోదాము నుంచి బయటకు తరలించిన అధికారులు



ప్రైవేట్ వాహనంలో పాడైన బియ్యాన్ని బయటకు తరలిస్తున్న దృశ్యం

ఉదయగిరి: ఉదయగిరి ప్రభుత్వ సివిల్ సప్లయ్ గోదాముల్లో ఉంచిన సుమారు 5 టన్నుల రేషన్ బియ్యం పురుగులు పట్టి పాడైపోయాయి. గతంలో విద్యుత్ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ సివిల్ సప్లయ్ గోదాములు ఉండేవి. ఈ గోదాములు మరమ్మతులకు గురికావడంతో మార్కెట్ కమిటీ ఆవరణలోని గోదాముల్లో బియ్యం నిల్వ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల జాతీయ రహదారి పనులు జరుగుతున్న నేపథ్యంలో అడ్డుగా ఉన్నందుకు వాటిని ప్రస్తుతం కూల్చివేస్తున్నారు. గోదాముల్లో ఉన్న రేషన్ బియ్యం తరలించేందుకు పరిశీలించగా పురుగులు పట్టి పాడైపోయి ఉన్నాయి. వాటిని ప్రైవేట్ వ్యక్తుల ద్వారా బయటకు తరలిస్తున్నారు. వీటిని ఏమి చేస్తారని అడిగితే దూరంగా పారేస్తామని వారు సమాధానం చెప్పారు. అధికారులను అడిగినా సమాధానం రాలేదు. సుమారు రూ.2 లక్షలు విలువ చేసే బియ్యం అధికారుల నిర్లక్ష్యం వల్ల వృథా అయ్యాయని స్థానికులు చర్చించుకుంటున్నారు.

వైద్య విద్య కలను ఛిద్రం చేయొద్దు



వైద్య విద్య కలలను ఛిద్రం చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలనుకోవడం అన్యాయం. గత ప్రభుత్వం ప్రతిభ చూపిన పేద విద్యార్థుల కల నెరవేర్చేందుకు రాష్ట్రంలో కొత్తగా మెడికల్ కళాశాలలను మంజూరు చేసింది. అయితే నేటి ప్రభుత్వం ఆ కళాశాలలను ప్రైవేటీకరించాలనుకోవడం దారుణం. నేను ర్యాంకు తెచ్చుకోవడం ద్వారా తిరుపతిలోని ప్రభుత్వ కళాశాలలో వైద్య విద్యలో చేరాను. ఇలా పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య విద్య చేరువ కావాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కళాశాలలను కొనసాగించాలి.

– నందిమండలం సుజిత్ వర్మ, బుజబుజనెల్లూరు, ఎంబీబీఎస్ రెండో సంవత్సర విద్యార్థి



ప్రభుత్వం మాట నిలుపుకోవాలి



ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సెల్ఫ్ ఫైనాన్స్ విధానం రద్దు చేస్తామని కూటమి ప్రభుత్వ పెద్దలు నమ్మబలికారు. నేడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ మాట నిలుపుకోవాలి. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పెరిగితే కొంత వరకు ర్యాంకు తగ్గినప్పటికీ ఏదో ఒక కళాశాలలో సీటు వస్తుంది. అయితే అందుకు విరుద్ధంగా నేటి ప్రభుత్వం ప్రైవేటీకరించేందుకు పూనుకుంటే పేద విద్యార్థులు సీటు లభించక తీవ్రంగా నష్టపోతారు.

– బి.నితిన్, నీట్ విద్యార్థి, సుందరయ్య కాలనీ, నెల్లూరు

చందా.. దందా

వరద పేరుతో కాసుల వేటలో ప్రభుత్వం

- బలవంతపు వసూళ్లకు అన్ని శాఖలకు టార్గెట్లు
- రేషన్ డీలర్ల కమీషన్‌లో 50 శాతం కోత
- పొగాకు రైతుల వద్ద నిర్బంధ వసూళ్లు
- వ్యాపారులకూ టార్గెట్ పెట్టిన సేల్స్ ట్యాక్స్ అధికారులు
- ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న ప్రజలు

ప్రజలకు కష్టం వస్తే ఆదుకోవాల్సిన ప్రభుత్వమే విపత్తుల పేరిట విరాళాల వేట కొనసాగిస్తోంది. చందాల పేరుతో దందాకు తెగబడుతోంది. రైతుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు ఏ ఒక్కరిని వదలకుండా బలవంతపు వసూళ్లకు పాల్పడుతోంది. ప్రతి శాఖకు టార్గెట్ పెట్టి నిర్బంధ వసూళ్లు చేస్తోంది.



సాక్షి ప్రతినిధి, నెల్లూరు: విపత్తుల వేళ విరాళాలను అడగడం సహజమే. ఎవరైనా వారి మనస్ఫూర్తిగా ఇష్టపడి ఇచ్చేదే తీసుకోవాలి. అంతేకాని మెడపై కత్తి పెట్టి విరాళాలు తీసుకోవడం ఒక్క టీడీపీ ప్రభుత్వానికే చెల్లింది. విజయవాడలో బుడమేరు వరద బాధితులను ఆదుకోవాలనే సాకుతో సామాన్య రైతులతో పాటు పొదుపు మహిళలు, అంగన్‌వాడీలు, వ్యాపారులు, రేషన్ షాపు డీలర్ల దగ్గర ఇంతంత వసూలు చేయాలని నిర్దేశించింది. ఇప్పటికే టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు అత్యుత్సాహం చూపి చిరు వ్యాపారుల నుంచి వసూలు చేశారు. చిరుద్యోగులు, ఉద్యోగులు, అధికారుల ఒక్క రోజు జీతాన్ని ఇవ్వాలని ప్రభుత్వమే నేరుగా జమ చేసుకుంది.

ఎన్నికలకు ముందు సంపద సృష్టించి అలవికాని సంక్షేమ పథకాలు అందిస్తామని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ఎన్నో హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తొలి రోజు నుంచే నాలిక మడేసింది. అమరావతి పేరుతో చందాలు మొదలు పెట్టిన ప్రభుత్వం.. అన్న క్యాంటీన్లకు విరాళాలు ఇవ్వాలంటూ డిమాండ్ చేసింది. తాజాగా విజయవాడలో వరదల పేరుతో ఏకంగా చందాల.. దందాలే చేస్తోంది. వరద బాధితుల పరామర్శకు వెళ్లిన సీఎం మిమ్మల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం దగ్గర డబ్బుల్లేవ్ అంటూనే మరో వైపు అన్ని వర్గాల ద్వారా నిర్బంధ వసూళ్ల పర్వానికి తెరలేపింది. ఆయా ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులపై బాధ్యతలు మోపింది. పంట ఉత్పత్తులు అమ్ముకునే రైతుల నుంచి రైతు కూలీల వరకు. చిరు వ్యాపారుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు.. సామాన్య గృహిణులైన పొదుపు మహిళల నుంచి ఉద్యోగుల వరకు ఇలా ఏ వర్గాన్ని వదిలి పెట్టకుండా నిర్దిష్ట మొత్తం చెల్లించాలంటూ టార్గెట్లు విధించింది.

నెల్లూరు జిల్లా నుంచే రూ.వందల కోట్లు!

ప్రభుత్వం విధించిన టార్గెట్ల ప్రకారం ఒక్క నెల్లూరు జిల్లా నుంచే రూ.వందల కోట్ల విరాళాల రూపంలో వసూళ్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. మొదటగా పొదుపు మహిళలతో మొదలు పెట్టితే.. జిల్లాలో దాదాపు 36 వేలకు పైగా పొదుపు గ్రూపులు ఉన్నాయి. ఒక్కొక్క పొదుపు గ్రూపు నుంచి రూ.వెయ్యి వసూలు చేయాలని డ్వాక్రా, మెప్మా విభాగాధిపతులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ లెక్కన దాదాపు రూ.3.60 కోట్లు వసూలు చేసే పనిలో ఆ శాఖల అధికారులు నిమగ్నమయ్యారు. జిల్లాలో మినీ, మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు సుమారుగా 4 వేల వరకు ఉన్నాయి. ఒక్కొక్క అంగన్‌వాడీ కేంద్రంలో ఒక వర్కర్, మరొకరు హెల్పర్ ఉంటారు. అందరూ కూడా ఒక రోజు వేతనం ఇవ్వాలని చెప్పినట్లు సమాచారం. ఇక జిల్లాలో 1,529 మంది రేషన్ డీలర్లు ఉన్నారు. వీరి నెల కమీషన్‌లో సగం అంటే.. దాదాపు ఐదారు వేలు ఉంటుంది. రేషన్ డీలర్ల నుంచి సుమారు రూ.కోటి ముక్కుపిండి వసూలు చేసే బాధ్యతను సివిల్ సప్లయీస్ శాఖకు అప్పగించింది. ఇక టీ కొట్టు నుంచి సూపర్ మార్కెట్ల వరకు రిజిస్టర్ దుకాణాలు దాదాపు లక్షన్నర వరకు ఉన్నాయి. వీరి దుకాణం, వ్యాపారం స్థాయిని బట్టి చందా మొత్తాలను నిర్దేశించి వసూలు చేసే బాధ్యతలను సేల్స్ ట్యాక్స్ శాఖాధికారులకు అప్పగించింది. వీరి నుంచి వసూలు చేసే మొత్తం రూ. కోట్లలోనే ఉంటుందని అంచనా. ఇక పారిశ్రామికవేత్తల నుంచి అయితే సీఎస్ఆర్ ఫండ్‌తో పాటు భారీ విరాళాలకు టార్గెట్లు పెట్టినట్లు సమాచారం. ఇక ఉద్యోగులు, అధికారులు అయితే వారి ఒక రోజు వేతనాన్ని ఇప్పటికే ప్రభుత్వం మినహాయించుకుంది. ఈ లెక్కన జిల్లాలోనే రూ.100 నుంచి రూ.150 కోట్లు వసూలు అవుతుందని సమాచారం.

రేషన్ డీలర్లు 50 శాతం కమీషన్

రేషన్ డీలర్లకు మూడు నెలలుగా కమీషన్ అందలేదు. ప్రతి నెలా బియ్యం తప్పితే ఇతర నిత్యావసరాల పంపిణీ జరగడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర డీలర్ల సంఘం ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం తీసుకున్న నిర్ణయం వివాదాన్ని రాజేసింది. అసలే ప్రభుత్వం నుంచి కమీషన్ డబ్బులు రాక ఇబ్బందులు పడుతుంటే వరద బాధితులకు విరాళం పేరుతో కమీషన్‌లో 50 శాతం ఇస్తామని రాష్ట్ర సంఘం ప్రకటించడంపై జిల్లా డీలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలుగా కమీషన్ రాకపోయినా పట్టించుకోని రాష్ట్ర నాయకులు జిల్లాలో డీలర్లను సంప్రదించకుండా, వారి బాధలను పట్టించుకోకుండా విరాళాలు ఇవ్వాలని ఒత్తిడి చేయడంపై మండి పడుతున్నారు. ఇప్పటికే కొందరు రేషన్ డీలర్లను టీడీపీ నేతలు బలవంతంగా తొలగించారు. మరి కొందరి నుంచి రూ.లక్షల్లో తీసుకుని వారినే కొనసాగిస్తున్నారు. ఇప్పటికే కష్టాల్లో ఉంటే.. పులిమీద పుట్రలా ఈ విరాళాల గోల ఏందంటూ జిల్లాలో 1,529 మంది రేషన్ డీలర్లు మండిపడుతున్నారు.

వ్యాపారుల నుంచి..

నెల్లూరు నగరంలో చిరు వ్యాపారుల నుంచి పెద్ద స్థాయి వ్యాపారులకు వరద బాధితుల సహాయం పేరుతో సేల్స్‌ట్యాక్స్ అధికారులు చుక్కలు చూపిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రతి వ్యాపారికి ఇంత ఇవ్వాలని నిర్దేశించినట్లు తెలుస్తోంది. దీంతో వ్యాపారులు ఇష్టం లేకపోయినా ఎంతో కొంత నగదును, వస్తు సామగ్రిని అందజేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అధికారుల బెదిరింపులతో రూ.కోట్ల వసూలు చేసినట్లు తెలుస్తోంది. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు తమ పార్టీ అధినేత మెప్పు కోసం చిరు వ్యాపారుల నుంచి హోల్‌సేల్ వ్యాపారుల వరకు వస్తు సామగ్రి కలెక్షన్ చేసినట్లు తెలుస్తోంది. రియల్టర్ల నుంచి భారీగా వసూలు చేస్తున్నారు. జిల్లాలో కొందరు అధికారులు వ్యవహరిస్తున్న అత్యుత్సాహంపై సామాన్య ప్రజలు, వ్యాపార వర్గాలు మండిపడుతున్నాయి.

పొగాకు రైతుల నుంచి నిర్బంధంగా..

జిల్లాలో డీసీపల్లి, కలిగిరి వేలం కేంద్రం పరిధిలో సుమారు 4 వేల మంది రైతులు పొగాకు సాగు చేస్తున్నారు. అందరూ చిన్న, సన్నకారు రైతులే. వరద బాధితుల సహాయార్థం పేరుతో ప్రతి రైతు రూ.250 వంతున చెల్లించేలా నిర్ణయం తీసుకున్నట్లు పొగాకు బోర్డు అధికారులతో ప్రకటన చేయించారు. రైతుల అభిప్రాయాలు తీసుకోకుండానే ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం రైతుల పొగాకు ఉత్పత్తుల విక్రయాలు చేసుకున్న సొమ్ము నుంచి బోర్డు అధికారులు బలవంతంగా కట్ చేసేలా నిర్ణయం తీసుకోవడంపై సన్న, చిన్న కారు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మత్స్య సంపదపై నిత్యపోరాటం

కావలి 'తీరం'లో తరచూ వివాదాలు

- నిబంధనలు ఉల్లంఘిస్తున్న తమిళ జాలర్లు
- భారీగా నష్టపోతున్న స్థానిక మత్స్యకారులు
- హార్బర్ వినియోగంలోకి వస్తేనే రక్షణ

కావలి సముద్ర తీరంలో స్థానిక మత్స్యకారులకు, తమిళ జాలర్లతో తరచూ చేపల వేట విషయమై ఘర్షణలు జరుగుతున్నాయి. భారీ బోట్లతో సముద్రంలో చేపల వేట చేసుకుంటూ కావలి మండలంలోని సముద్ర తీర ప్రాంత జలాల్లోకి తమిళ జాలర్లు వస్తున్నారు. మన ప్రాదేశిక జలాల్లోకి తమిళ జాలర్లు అక్రమంగా చొరబడి వేట చేయడమే కాకుండా, మత్స్యకారుల వలలను ధ్వంసం చేస్తున్నారు.



కావలి: ఇటీవల చెన్నాయపాళెం, పెద్దపట్టపుపాళెం గ్రామాలకు చెందిన మత్స్యకారులు సముద్రంలో మన పరిధిలోకి వచ్చిన తమిళ జాలర్ల బోట్లను చుట్టుముట్టినప్పుడు ఘర్షణ జరిగింది. తమిళ బోట్లు పరారైపోగా, ఒక్క బోటు మాత్రం స్థానిక మత్స్యకారులు తమ ఆధీనంలోకి తీసుకుని అందులో ఉన్న ఆరుగురిని బందీలుగా పట్టుకున్నారు. తరువాత తమిళ బోట్ల యజమానులు లాబీయింగ్ చేయడంతో మధ్యస్తం జరిగి వారిని వదిలేశారు. ఈ నేపథ్యంలో తమిళ జాలర్లు రగిలిపోతున్నారని, తాము సముద్రంలో వేటకు పోతే హెచ్చరికలు చేస్తున్నారని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. తమిళ జాలర్ల వద్ద ఉండే వేట సామగ్రి, బోటు సైజు మనకంటే పెద్దవిగా ఉంటాయి. స్థానిక మత్స్యకారులు చిన్న బోట్లలో చేపలు వేట చేస్తూ వలలను సముద్రపు నీటిలో వదులుతారు. తమిళ జాలర్లు వచ్చి భారీ బోట్లతో స్థానిక మత్స్యకారుల బోట్లను ఢీకొట్టి నష్టపరచడం, నీటిలో ఉన్న వలలను ధ్వంసం చేయడం చేస్తున్నారు.

వివాదం ఎలా వస్తున్నదంటే...

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 169 కిలోమీటర్లు ఉన్న సముద్ర తీరం వెంబడి సుమారు లక్ష మంది మత్స్యకారులకు చేపలు వేట వృత్తి. వీరివద్ద చేపలు వేటకు వినియోగించే తెప్పలు, బోట్లు, వలలు చాలా సాధారణ రకానికి చెందినవి. వీటితో సముద్రంలో చేపలు వేట చేస్తూ అరకొరగానే మత్స్య సంపదను సేకరిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. తెప్పలతో చేపలు వేట చేసే మత్స్యకారులు ఒడ్డు నుంచి 8 కిలోమీటర్ల వరకు సముద్రంలో చేపల వేట చేసుకోవాలి. ఇవి చేతి తెడ్డుతో సముద్రంలోకి వెళ్లేవి. సామర్థ్యం ఉంటే ఇంకా సముద్రం లోపలికి వెళ్తుంటారు. ఇక ఇంజన్ బోట్లు ఒడ్డు నుంచి 8 కిలోమీటర్లు దాటిన తర్వాత సముద్రంలోకి వెళ్లి వేట చేసుకోవాలి. ఇది మత్స్యశాఖ అమలు చేస్తున్న నిబంధన. సముద్రంలో మత్స్య సంపద మందగించి పోవడంతో రెక్కల కష్టానికి తగిన విధంగా మత్స్య సంపద దొరకడం లేదని, కనీసం డీజిల్ ఖర్చు కూడా ఒక్కోసారి రావడం లేదని మత్స్యకారులు వాపోతుంటారు. సముద్రంలో ఒడ్డు నుంచి 23 కిలోమీటర్లు అవతల ఇతర రాష్ట్రాలకు చెందిన బోట్లు చేపలు వేట చేసుకోవచ్చు. తమిళనాడులోని నాగపట్నం, కడలూరు, పాండిచ్చేరిలోని పొరైకల్ తదితర సముద్ర తీర ప్రాంతాలు భారీ మత్స్యసంపద ఎగుమతి చేసే కేంద్రాలుగా ఉన్నాయి. ఈ మూడు చోట్ల కోట్లకు పడగలెత్తిన వ్యక్తులు భారీ ఇంజన్లతో కూడిన బోట్లను కొనుగోలు చేసి కూలీల ద్వారా సముద్రంలో చేపలు వేట చేయిస్తుంటారు. కూలీలుగా జాలర్లనే పెట్టుకొంటారు. బోట్లు ఆధునీకరణతో భారీగా ఉండి, అత్యంత వేగంతో నీటిపై ప్రయాణిస్తుంటాయి. మన మత్స్యకారుల బోట్లు గంటకు 20 కిలోమీటర్లు వేగంతో సముద్రంలో ప్రయాణిస్తే, తమిళ బోట్లు గంటకు 100 కిలోమీటర్లు వేగంతో ప్రయాణిస్తాయి. అలాగే తమిళ బోట్లలో జాలర్ల వద్ద వలలు కూడా అధునాతనమైనవి ఉంటాయి. సముద్రంలో చేప పిల్లలు నుంచి వందల కిలోలు బరువు ఉంటే చేపలను కూడా సునాయసంగా ఒడిసి పట్టుకోగలిగిన సామర్థ్యం తమిళ జాలర్ల వలల సొంతం. మన మత్స్యకారులు సముద్రంలో వలలు వేసిన తర్వాత వాటిని ఒక బృందంగా బోట్లలోకి లాగుతారు. అయితే తమిళ బోట్లలో జాలర్లు మినీ క్రేన్‌లతో సముద్రం నుంచి వలలను లాగుతారు. ఇలా అన్ని రకాలుగా తమిళ జాలర్లు సముద్రంలో చేపలు వేటలో పైచేయిగా ఉంటుంటారు. అయితే తమిళ జాలర్లు అంతర రాష్ట్ర సరిహద్దు అయిన సముద్రంలోని 23 కిలోమీటర్ల అవతల కాకుండా, ఇంకా ముందుకు వచ్చి మన మత్స్యకారులు వేట చేసే జలాల్లో చేపల వేట చేస్తుంటారు. ఇంకా దారుణం ఏమిటంటే కొయ్య తెప్పపై చేతి తెడ్డుతో చేపలు వేట చేసే 8 కిలోమీటర్ల లోపు సముద్ర జలాల్లోకి సైతం తమిళ బోట్లు వచ్చి మత్స్య సంపదను కొల్లగొడుతున్నాయి. ఇక్కడే వివాదం ఏర్పడుతోంది. మన పరిధిలోని సముద్ర జలాల్లో తమిళ జాలర్లు చేపలు వేట చేస్తూ, తమ జీవనోపాధిని ప్రశ్నార్థకం చేస్తున్నారని స్థానిక మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశం జిల్లా వాడరేవు నుంచి విశాఖపట్నం సముద్ర తీరం వరకు మన రాష్ట్రానికి చెందిన పెద్ద బోట్లు చేపలు వేట చేస్తుంటాయి. అందుకే ఆ ప్రాంతంలోని సముద్ర జలాల్లోకి తమిళ బోట్లు వెళ్లవు. వాడరేవు నుంచి నెల్లూరు జిల్లాలోని తడ వరకు ఉన్న సముద్ర తీరంలో పెద్ద బోట్లు లేకపోవడంతో తమిళ జాలర్లు అడ్డూ అదుపు లేకుండా అడ్డగోలుగా మన మత్స్యకారుల జలాల్లో తిష్ట వేసి మత్స్య సంపదను దోచుకొంటున్నారు.

ఫిషింగ్ హార్బర్ వినియోగంలో ఉంటే...

మన మత్స్యకారుల జీవనోపాధికి సంబంధించిన ఈ సమస్యకు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వినియోగంలోకి వస్తే పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నారు. రాష్ట్ర మారిటైమ్ బోర్డు పర్యవేక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉంటుంది కాబట్టి పాటు మత్స్యకారుల వేటకు, ఆస్తుల రక్షణకు వీలు కలుగుతుంది. మెరైన్ దళాలు అనుక్షణం సముద్ర జాలాలపై నియంత్రణ చేస్తుంటాయి కాబట్టి మన మత్స్యకారుల వేటకు ఆటంకం ఉండదు.

రాజధాని వస్తుందని నమ్మబలికి...

- సొమ్ము చేసుకున్న వెంచర్ నిర్వాహకులు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు
- కేసు నమోదు చేసిన పోలీసులు

నెల్లూరు సిటీ: ప్రకాశం జిల్లా దొనకొండ ప్రాంతంలో రాజధాని రాబోతుందంటూ ఇక్కడ స్థలాలు కొనుగోలు చేస్తే మంచి ఆదాయం వస్తుందని ఓ వ్యక్తిని మోసగించి లక్షల రూపాయలు సొమ్ము చేసుకున్న ఒంగోలుకు చెందిన శుభం డెవలపర్స్‌పై దర్గామిట్ట పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. సరస్వతీనగర్‌కు చెందిన ఆకుల వెంకటేశ్వర్లును ఒంగోలుకు చెందిన శుభం డెవలపర్స్ కంపెనీ యజమాని, సేల్స్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ ఏజెంట్‌లు అయిన ముగ్గురు వ్యక్తులు 2020లో కలిసి దొనకొండ ప్రాంతంలో తాము వెంచర్లు వేస్తున్నామని, అదే ప్రాంతంలో రాజధాని కూడా రాబోతుందని, ఇప్పుడే ఆ స్థలాలు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో మంచి ధరలు పలుకుతాయని నమ్మబలికారు. వారు వేస్తున్న హైవే మెగా గార్డెన్స్‌లో దొనకొండలో రెండు ప్లాట్లు కొనుగోలు చేయాలని మాయమాటలు చెప్పి రూ.5.50 లక్షలు పలు దఫాలుగా సొమ్ము చేసుకున్నారు. అయితే వారు ఆ స్థలాలను వెంకటేశ్వర్లుకు రిజిస్ట్రేషన్ చేయకపోగా ఆ వెంచర్‌ను కూడా మధ్యలోనే డెవలప్ చేయకుండా ఆపివేశారు. అప్పటి నుంచి వెంకటేశ్వర్లుకు సదరు సంస్థ నిర్వాహకులు సరైన సమాధానం చెప్పకుండా, కట్టిన సొమ్మును తిరిగి చెల్లించకుండా వేధించడం మొదలు పెట్టారు. పలుమార్లు వారి చుట్టూ తిరిగి విసిగిపోయిన వెంకటేశ్వర్లు దర్గామిట్ట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఇప్పటి వరకు తాను చెల్లించిన నగదుకు వడ్డీ, తాను వారి సంస్థ చుట్టూ తిరిగినందుకు అయిన ఖర్చులు మొత్తం సుమారు రూ.10 లక్షలు వరకు నష్టపోయి ఉన్నానని, ఆ సంస్థ నిర్వాహకులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఇన్‌స్పెక్టర్ రోశయ్య శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమతులు లేకున్నా దొడ్డిదారిలో..

- యథేచ్ఛగా ఇసుక విక్రయాలు
- సొమ్ముచేసుకుంటున్న టీడీపీ నాయకులు

నెల్లూరు (సెంట్రల్): గత ప్రభుత్వంలో కొరత లేకుండా దొరికిన ఇసుక ఇప్పుడు అధిక రేటు పలుకుతోంది. అధికారికంగా ఎక్కడా ఇంకా ఇసుక అమ్మకాలు ప్రారంభం కాకపోయినా అనధికారికంగా దొడ్డిదారిలో తెలుగు తమ్ముళ్లు ఇష్టానుసారంగా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

జిల్లాలో మూడు చోట్ల ఇసుక పాయింట్లు పెట్టేందుకు ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ అధికారులు ఏర్పాట్లు చేశారు. నెల్లూరులోని పెన్నా బ్యారేజీ వద్ద 13.11 లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వి పొట్టేపాళెం వద్ద స్టాక్ యార్డులో నిల్వ పెట్టేందుకు, సంగం ప్రాంతంలో పెన్నా నది నుంచి 12.24 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక సంగంలో స్టాకు పాయింటుకు, మూడవది పెన్నా నది నుంచి 7.50 లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వి సూరాయపాళెం వద్ద స్టాకు పాయింట్‌కు చేర్చేందుకు సన్నాహాలు చేశారు. ప్రభుత్వం వాటి విక్రయానికి ఇంకా అనుమతులు ఇవ్వలేదు.

గతంలో పది ప్రాంతాల్లో...

గత ప్రభుత్వంలో జిల్లాలో 11 ప్రాంతాల్లో ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేశారు. నేరుగా రీచ్ వద్దకే వాహనాలు వెళ్లి ఇసుకను నింపుకునే విధంగా ఏర్పాటు చేశారు. జిల్లాలో ఎక్కడా ఇసుక కొరత లేకుండా, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేది. ప్రస్తుతం పెన్నాలో అసలు నీళ్లే లేవు. కాని రీచ్‌లకు ఇంతవరకు అనుమతులు లేవు. స్టాకు పాయింట్లు చూసినా కేవలం మూడు చోట్లే ఏర్పాటు చేస్తున్నారు.



పెన్నాలో ఇసుక లోడింగ్‌కు సిద్ధంగా ఉన్న ట్రాక్టర్లు

బ్లాక్‌లో యథేచ్ఛగా...

ఇసుక సామాన్యులకు అందకపోయినా అధికార పార్టీ నాయకులకు మాత్రం అందినంత దొరుకుతోంది. అధికారికంగా రీచ్‌లకు అనుమతులు లేకపోయినా అధికార పార్టీ నాయకులు మాత్రం నేరుగా పెన్నా నదిలోని ఇసుక పాయింట్ల వద్దకు వెళ్లి ఇష్టానుసారంగా తరలిస్తున్నారు. ప్రధానంగా నెల్లూరుకు ఒక ట్రాక్టర్ ఇసుక ధర రూ.8 వేల నుంచి రూ.9 వేలు తీసుకుని తోలుతున్నారంటే ఇసుక దందా ఎలా నడుస్తుందో తెలుస్తోంది. ఇదంతా పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ అధికారులకు తెలిసే జరుగుతుండడం గమనార్హం. అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో ఎక్కడా ఇసుక అక్రమ రవాణా ఆపడానికి అధికారులు సాహసించడం లేదు.

25 టన్నుల రేషన్ బియ్యం, లారీ స్వాధీనం



విజిలెన్స్, రెవెన్యూ అధికారులు పట్టుకున్న రేషన్ బియ్యం లారీ

వెంకటాచలం: అక్రమ రవాణా చేస్తున్న 25 టన్నుల రేషన్ బియ్యంతో పాటు లారీని విజిలెన్స్, రెవెన్యూ అధికారులు వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద శనివారం తెల్లవారుజామున పట్టుకున్నారు. రాత్రి వేళల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందని విజిలెన్స్ అధికారులకు సమాచారం రావడంతో విజిలెన్స్, రెవెన్యూ అధికారులు కలిసి టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించారు. నెల్లూరు వైపు నుంచి చెన్నై వెళుతున్న లారీని ఆపి తనిఖీ చేయగా అందులో 25 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఎలాంటి బిల్లులు లేకుండా తరలిస్తుండడంతో లారీడ్రైవర్‌తో పాటుగా రేషన్ బియ్యం లోడు లారీని వెంకటాచలం పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

బీఎస్‌ఎన్‌ఎల్ వైఫై రోమింగ్ సేవలు ప్రారంభం

నెల్లూరు (బారకాసు): బీఎస్‌ఎన్‌ఎల్ జిల్లాలోని ఇంటర్నెట్ వినియోగదారులకు ఉచిత వైఫై రోమింగ్ సేవలు ప్రారంభించినట్లు ఆ సంస్థ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇంటర్నెట్ వినియోగదారులకు ఫైబర్ టు ది హోం (ఎఫ్‌టీటీహెచ్) వినియోగదారులందరికీ నూతనంగా ఉచిత వైఫై రోమింగ్ సేవలు అందుతాయని తెలిపింది. తద్వారా బీఎస్‌ఎన్‌ఎల్ ఎఫ్‌టీటీహెచ్ వినియోగదారులకు కనెక్టివిటీని మెరుగుపరచడం, దేశ వ్యాప్తంగా రోమింగ్ చేస్తున్నప్పుడు అంతరాయం లేని వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. ఈ ఉచిత వైఫై రోమింగ్ స్కీంను సద్వినియోగం చేసుకోవడానికి, నూతన సేవల సౌలభ్యం అనుభవించడానికి జిల్లాలోని ఎఫ్‌టీటీహెచ్ వినియోగదారులందరినీ బీఎస్‌ఎన్‌ఎల్ ఆహ్వానిస్తోందని వివరించింది. మరింత సమాచారం కోసం బీఎస్‌ఎల్‌ఎన్ వెబ్‌సైట్ www.ap.bsnl.co.in ని సందర్శించవచ్చని తెలిపింది.

SOUTH INDIAN Bank

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్ రీజినల్ ఆఫీస్: నం.157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్‌విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్ – 500009.

Ref:- RO-HYD/REC/GEN/0332/2024-25 తేది: 11-09-2024

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు 9(1)కి నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

	రుణ గ్రహీత
1.	శ్రీ ఇమ్మడిశెట్టి మల్లిఖార్జునరావు డి.నం.548, షాప్ నం.2, సత్యనారాయణ రైస్ మిల్ కాంపౌండ్, ఉస్మాన్ సాహెబ్ పేట్ SPSR నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ – 524002. మరియు: ఫ్లాట్ నం.102, 1వ అంతస్తు, JV రాజు హోమ్స్, శ్రీరంగరాజపురం స్టోన్‌హౌస్ పేట్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ – 524002.
	గ్యారంటార్
2.	Ms. ఇమ్మడిశెట్టి సుశీల @ ఇమ్మడిశెట్టి వెంకట సుశీల ఫ్లాట్ నం.102, 1వ అంతస్తు, JV రాజు హోమ్స్, శ్రీరంగరాజపురం స్టోన్‌హౌస్ పేట్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ – 524002.
3.	శ్రీ ఇమ్మడిశెట్టి విజయ్‌కుమార్ ఫ్లాట్ నం.102, 1వ అంతస్తు, JV రాజు హోమ్స్, శ్రీరంగరాజపురం స్టోన్‌హౌస్ పేట్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ – 524002.

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ నెల్లూరు (సెక్యూర్డ్ క్రెడిటార్)కు తనఖాపెట్టిన దిగువ వివరించబడిన స్థిరాస్తి ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే స్వాధీనంలోకి తీసుకోబడినదని, పైన పేర్కొన్న రుణగ్రహీత, గ్యారంటార్(ల) నుండి ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ నెల్లూరు (సెక్యూర్డ్ క్రెడిటార్)కు చెల్లించవలసిన బకాయి 31-08-2024 నాటికి M/s త్రిష్టి ట్రేడర్స్ ఖాతాలో రుణ సదుపాయాలకు సంబంధించి మొత్తం **రూ. 1,12,08,665.83 (ఒక కోటి పన్నెండు లక్షల ఎనిమిదివేల ఆరువందల అరవై ఐదు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే)**తో పాటు భవిష్య వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు మొ॥వి రికవరీ చేయడానికి సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" ప్రాతిపదికన", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" నిబంధనపై **10-10-2024**న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతకు/ గ్యారంటార్‌కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ఆస్తి యజమాని పేరు	Ms. ఇమ్మడిశెట్టి సుశీల @ ఇమ్మడిశెట్టి వెంకట సుశీల

స్థిరాస్తి వివరణ:

SRO స్టోన్‌హౌస్‌పేట్, డాక్యుమెంట్ నం.4418/2015 మరియు బిల్డర్ అగ్రిమెంట్ నం. 4419/2015గా నమోదైన తేది 10-09-2015 గల సేల్‌లో మరింత పూర్తిగా వివరించిన Ms. ఇమ్మడిశెట్టి సుశీల @ ఇమ్మడిశెట్టి వెంకట సుశీల పేరుగల, దానిపై గల అన్ని ఇతర అనుబంధ హక్కులు మరియు అభివృద్ధితో పాటు శ్రీరంగరాజపురం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు సిటీ, నెల్లూరు బిట్-II గ్రామంలో ఉస్మాన్‌సాహెబ్‌పేట, సర్వే నం.187/2లో గల భూమిపై నిర్మించిన, మొత్తం 880 చ.గజాల విస్తీర్ణం గల భూమిలో 50.16 చ.గజాల అవిభాజ్య వాటాతోపాటు స్టిల్ట్ ఫ్లోర్ నం.102లో 80 చ.అ. కార్‌పార్కింగ్ స్లాట్‌తోపాటు కామన్ ఏరియాలు మరియు సదుపాయాలు, ఇతర సౌకర్యాలలో అన్ని హక్కులు మరియు RCC కన్‌స్ట్రక్షన్‌లో ఫ్లాట్, 1550 చ.అ. లేదా 143.999 చ.మీటర్లతో "J.V. రాజు హోమ్స్" నివాస అపార్ట్‌మెంట్‌లో నిర్మించిన గ్రౌండ్‌ఫ్లోర్‌లోని ఫ్లాట్ నం.102 యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్రభుత్వ పిల్లల హాస్పిటల్‌కు అనుకుని ఉన్న ఈ ఇంటి స్వంత ప్రహరీగోడ, **దక్షిణం:** కొంతమేరకు ఉదయ సుజాతమ్మ ఇంటికి అనుకుని ఉన్న ఈ ఇంటి స్వంత ప్రహరీగోడ మరియు తరువాత కొంతమేరకు ఉదయ సుజాతమ్మ ఇంటిగోడ, **తూర్పు:** కొంతమేరకు రోడ్డు, కొంతమేరకు రాచమళ్ళ లక్ష్మి, రాచమళ్ళ శివప్రసాద్ యొక్క ఇళ్ళు, **పశ్చిమం:** కొంతమేరకు ప్రభుత్వ పిల్లల హాస్పిటల్‌కు అనుకుని ఉన్న ఈ ఇంటి యొక్క స్వంత ప్రహరీగోడ మరియు ఇతరుల ఇళ్ళు.

స్వాధీనతా రకం	భౌతిక స్వాధీనత
రిజర్వు ధర	రూ.62,00,000/- (అరవై రెండు లక్షల రూపాయలు మాత్రమే)
బయానా (EMD)	రూ. 6,20,000/- (ఆరు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే) బయానాను 09-10-2024న లేదా ఆలోగా సా.4.00 గం. లోగా దాఖలు చేయాలి.
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)
వేలం తేది మరియు సమయం	10-10-2024న ఉ.11.00 గం. నుండి మ.12.00 గం. వరకు (అమ్మకం పూర్తయ్యే వరకు 5 నిమిషాల అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో)
బ్యాంకుకు తెలిసిన బాకీలు రుణభారాలు	లేవు

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వెబ్‌సైట్ అంటే **www.southindianbank.com** వెబ్ పోర్టల్‌లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. వివరాలు **https://bankauctions.in** లో కూడా లభిస్తాయి. ఆస్తి తనిఖీకి సంబంధించి ఏదేని తదుపరి స్పష్టీకరణ, ఇ-వేలం నియమ నిబంధనలు లేదా బిడ్ల దాఖలు కోసం సంప్రదించండి: సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, 09778495589 / 09000297130.

తేది:11-09-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ (చీఫ్ మేనేజర్)

క్యాష్ కొట్టు.. పోస్టు పట్టు

- సమగ్ర శిక్షలో నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్ట్ ఉద్యోగి నియామకం
- ఆర్థిక శాఖ ఆదేశాలు ఉల్లంఘించి మరీ పోస్టింగ్
- ఏడేళ్లు విధులకు ఎగనామం పెడితే.. తిరిగి అదే పోస్టు
- భారీగా దండుకున్నారనే ఆరోపణలు
- కలెక్టర్‌ను తప్పుదోవ పట్టించిన అధికారిణి
- రిలీవ్ చేసిన మరో ఉద్యోగిని మూడు నెలలుగా కొనసాగింపు

సమగ్ర శిక్ష విభాగంలో అవినీతి రాజ్యమేలుతోంది. ఆ శాఖ అధికారులు ఆర్థిక శాఖ, ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడిచి ఉద్యోగ నియామకాలు చేపట్టారన్న ఆరోపణలున్నాయి. అయిన వాళ్లకు ఆకుల్లో.. కాని వారికి కంచాల్లో అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ముడుపులు ఇచ్చుకుంటే మాత్రం ఎకాఎకినా పోస్టింగ్ ఇచ్చేస్తారు. సమగ్రశిక్షలో విలీనం అయిన మరో విభాగంలో ఓ ఉద్యోగికి పోస్టింగ్ ఇవ్వడానికి మాత్రం నిబంధనలు అడ్డొస్తాయి. డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న మరో ఉపాధ్యాయుడిని రిలీవ్ చేస్తూ రెగ్యులర్ విధులకు బదిలీ చేసినా.. సదరు శాఖ ఉన్నతాధికారి మూడు నెలలుగా అదే పోస్టులో కొనసాగుతుండడం కొసమెరుపు.



సాక్షి ప్రతినిధి, నెల్లూరు: జిల్లాలోని సమగ్ర శిక్ష శాఖ అధికారి తానే బాస్ అనుకుని వ్యవహరిస్తున్నారు. క్యాష్ కొడితే.. ఎంత అసాధ్యమైన వ్యవహారాన్ని కూడా సునాయాసంగా చేయించడంలో సదరు అధికారికి వెన్నతో పెట్టిన విద్య. సదరు అధికారికి జిల్లా కలెక్టర్ ఆదేశాలను నిబంధనల పేరుతో సున్నితంగా పక్కన పడేస్తారు. ఇక ఆర్థిక శాఖ, ప్రభుత్వ ఉత్తర్వులంటే అసలు లెక్కేలేదు. వీరి ఆదేశాలను ఉల్లంఘించి తన శాఖలో అవుట్ సోర్సింగ్‌లో పోస్టును భర్తీ చేయడంతో పాటు కలెక్టర్ ప్రతిపాదనలను విస్మరిస్తూ బరితెగించారు. వివరాల్లోకి వెళ్తే.. బోగోలు మండల విద్యావనరుల కార్యాలయంలో తొమ్మిదేళ్ల క్రితం డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా కాంట్రాక్ట్ ఉద్యోగిగా ఓ మహిళను నియమించారు. ఆమె కొంత కాలం పాటు పని చేశాక ఎటువంటి సమాచారం లేకుండానే విధులకు ఎగనామం పెట్టింది. ఏడేళ్ల పాటు ఆమె విధులకు హాజరు కాలేదు. ఏడాది క్రితం ఆమెను సైదాపురంలో ఎంఈఓ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా నియామకం చేస్తూ సమగ్రశిక్ష అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నియామకం చేపట్టి, భారీగానే ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలున్నాయి. అవుట్ సోర్సింగ్/ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఎటువంటి సర్వీసు రూల్స్ ఉండవు. సాధారణంగా ఒక ప్రభుత్వ ఉద్యోగి ఐదేళ్ల పాటు సెలవులో ఉంటే ఆ ఉద్యోగిని తొలగిస్తారు. అలాంటిది ఏడేళ్ల పాటు విధులకు డుమ్మా కొట్టిన కాంట్రాక్ట్ ఉద్యోగిని తిరిగి అదే పోస్టులో ఎలా తీసుకున్నారో మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది.

కలెక్టర్‌నే తప్పుదోవ పట్టించి..

జీఓ నంబర్ 58 ప్రకారం ప్రభుత్వ అనుమతి లేకుండా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ నియామకం చేపట్టరాదని కలెక్టర్, హెచ్‌ఓడీలకు, సెక్రటరీలకు ఆర్థిక శాఖ స్పష్టమైన ఆదేశాలిచ్చింది. కానీ సదరు అధికారిణి మాత్రం గత కలెక్టర్‌కు సదరు జీఓ విషయం దాచి కాంట్రాక్ట్ ఉద్యోగి నియామకం చేయించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. అలహరి అనిల్ అనే యువకుడు నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్‌లో క్లర్కుగా పనిచేస్తున్నాడు. ఆ ప్రాజెక్ట్‌ను సమగ్ర శిక్షలో విలీనం చేశారు. అనిల్‌కు పోస్టు పోవడంతో సమగ్ర శిక్షలో తన విద్యార్హతకు తగిన పోస్టు ఇప్పించాలని కలెక్టర్‌కు స్పందన కార్యక్రమంలో దరఖాస్తు పెట్టుకున్నాడు. ఆ యువకుడి దరఖాస్తును కలెక్టర్ సమగ్ర శిక్ష అధికారికి పంపించడంతో సదరు అధికారి జీఓ నంబర్ 58, జీఓ నెంబర్ 122 ప్రకారం అవుట్‌సోర్సింగ్/ కాంట్రాక్ట్ ఉద్యోగ నియామకాలు చేపట్టరాదని తేల్చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా నియామకం చేయమని తెగేసి చెప్పింది. కానీ అదే సమయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా మహిళకు మాత్రం పోస్టు ఇచ్చేసింది.



రిలీవ్ చేసిన ఉద్యోగిని అదే పోస్టులో కొనసాగిస్తూ

అనంతసాగరం మండలం జంగాలకాలనీ హైస్కూల్లో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు సమగ్ర శిక్ష కార్యాలయంలో ఐఎఫ్‌ఫీ/టీవీ నోడల్ అధికారిగా పని చేస్తున్నాడు. అయితే మూడు నెలల క్రితం ఆ ఉపాధ్యాయుడ్ని నోడల్ అధికారి పోస్టు నుంచి రిలీవ్ చేసి తిరిగి పాఠశాలకు కేటాయించారు. కానీ ఆ ఉపాధ్యాయుడు మాత్రం హైస్కూల్‌కు ఎగనామం పెట్టి రిలీవ్ అయినా పోస్టులోనే కొనసాగుతున్నాడు. ఆ శాఖ ఉన్నతాధికారి సహకారంతో మూడు నెలలుగా అదే పోస్టులో కొనసాగుతున్నా.. చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆ పోస్టుకు భారీగా డిమాండ్ ఉండడంతో కొందరు ఉపాధ్యాయులు రాజకీయ ఒత్తిళ్లతో ప్రయత్నిస్తున్నారు. కానీ ఎలాంటి ఉత్తర్వులు లేకుండానే మూడు నెలలుగా నోడల్ అధికారి పోస్టులో కొనసాగించడం ఆ అధికారికే చెల్లింది.

వ్యసనాలకు బానిసై.. రూ.కోట్ల అప్పుల పాలై..

- అత్తింటి రూ.కోట్ల ఆస్తిని కాజేయడానికి బావమరిది హత్య
- హత్యకు రూ.10 లక్షలకు సుఫారి
- దగ్గరుండి హడావుడిగా అంత్యక్రియలు
- ఆచారం ప్రకారం ఖననం.. అయితే దహనం చేసిన వైనం
- భర్త కిరాతకం తెలుసుకుని తాళి తెంచి ముఖాన కొట్టిన భార్య



హంతకుడు శ్రీకాంత్

ఆ యువతి, యువకుడిది ఒకే ఊరు. బీటెక్ వరకు చదువుకున్నారు. పెద్దలు కుదిర్చిన వివాహం చేసుకున్నారు. అయితే ఆ యువకుడు వ్యసనాలకు బానిస అయ్యాడు. ఆన్‌లైన్‌లో కోడి పందెం ఆడుతూ రూ. కోట్ల అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చే స్థాయిలో సంపాదించలేకపోవడంతో అత్తింటి రూ.కోట్ల ఆస్తిని దక్కించుకోవడానికి, ఏకైక వారసుడైన బావ మరిదిని సుపారి ఇచ్చి హత మార్చిన దారుణం పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది.

కావలి: కొండాపురం మండలం సత్యవోలుకు చెందిన మద్దసాని ప్రకాశం కుటుంబం 20 ఏళ్ల క్రితం కావలికి వచ్చి బంగారం వ్యాపారం చేసుకుంటూ స్థిరపడ్డారు. ప్రకాశంకు కుమారుడు యశ్వంత్, కుమార్తె అమూల్య సంతానం. ఇద్దరు బీటెక్ చదివారు. సత్యవోలుకు చెందిన గోగుల శ్రీకాంత్ కూడా బీటెక్ చదవడంతో అమూల్యతో 2017లో వివాహం జరిగింది. గోగుల శ్రీకాంత్, అమూల్య దంపతులకు ఒక కుమారుడు ఉన్నాడు. సత్యవోలు అగ్రహారానికి చెందిన గద్దె రాజా అనే అతనితో కలిసి హైదరాబాద్‌లో గోగుల శ్రీకాంత్ హాస్టల్‌ను ఏర్పాటు చేసి గదులను అద్దెలకు ఇచ్చే వ్యాపారం ప్రారంభించారు. ఆ హాస్టల్‌లోనే ఒక గదిలో మద్దసాని ప్రకాశం కుమారుడు యశ్వంత్ ఉండేవాడు. ఈ క్రమంలో వ్యసనాలకు బానిసైన గోగుల శ్రీకాంత్ బెట్టింగ్‌లు ఆడటానికి అప్పులు చేశాడు. ప్రధానంగా కోడిపందెం ఆన్‌లైన్ బెట్టింగ్‌లో రూ.కోట్లు పోగొట్టుకున్నాడు. ఈ నేపథ్యంలోనే అత్తింటి ఆస్తిపై కన్నేసిన శ్రీకాంత్ బావమరిది యశ్వంత్‌పై భార్య అమూల్య, అత్తమామలకు చెడు అభిప్రాయం కలిగేలా వారికి చాడీలు చెప్పసాగాడు. అమ్మాయిలతో తిరుగుతున్నాడని, మత్తు పదార్థాలు సేవిస్తున్నాడని, ఎప్పుడు ఎవరితో ఎలాంటి సమస్యలు తీసుకొచ్చి అందర్ని సమస్యల్లో ముంచుతాడని కావలిలోని అత్తమామలకు బావమరిదిపై కల్పిత కథలు చెప్పి ఈసడించుకునేలా చేశాడు.

సుపారి గ్యాంగ్‌తో హత్య

తన కుట్రను శ్రీకాంత్ రెండో దశకు తీసుకెళ్లాడు. తాను నిర్వహించే హాస్టల్‌కు పక్కనే ఉన్న మరో హాస్టల్‌లో వంట పని చేసే వారితో కలిసి బావమరిది యశ్వంత్‌ను హత్య చేసేలా రూ.10 లక్షలకు సుపారి మాట్లాడుకున్నాడు. రూ.2 లక్షలు అడ్వాన్స్ కూడా ఇచ్చాడు. ఇద్దరు సుపారి గ్యాంగ్ సభ్యులను యశ్వంత్ ఉంటున్న గదిలోనే ఉండేట్లు శ్రీకాంత్ ఏర్పాట్లు చేశాడు. అయితే జలదంకి మండలం చోడవరానికి చెందిన యశ్వంత్ స్నేహితుడు కూడా ఏదో పనిపై హైదరాబాద్‌కు వెళ్లి యశ్వంత్ గదిలోనే ఉన్నాడు. ఈ నెల 6వ తేదీ అర్ధరాత్రి సుపారి గ్యాంగ్ యశ్వంత్‌ను హత్య చేసి, ఫ్యాన్‌కు ఉరేసి ఆత్మహత్యగా చిత్రీకరించారు. ఇవన్నీ కూడా భయంతో నిద్రపోతున్నట్లు నటిస్తున్న యశ్వంత్ స్నేహితుడు గమనిస్తున్నాడు. సుపారి గ్యాంగ్ ఒక దశలో హత్య చేయడం ఇష్టపడక ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయిస్తే ప్రాణాలు దక్కుతాయని శ్రీకాంత్‌కు ఫోన్ చేశారు. హత్య చేయాల్సిందే అని స్పష్టం చేయడంతో ఆ పని పూర్తి చేశారు.

హడావుడిగా అంత్యక్రియలు

యశ్వంత్ మృతదేహాన్ని హైదరాబాద్ దాటే వరకు జాగ్రత్తగా గోగుల శ్రీకాంత్ తన వాహనంలో దాటించి, అనంతరం మృతదేహాన్ని మద్దసాని ప్రకాశం తెచ్చిన వాహనంలోకి మార్చాడు. యశ్వంత్ మృతదేహం ఈ నెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు కావలికి చేరుకుంది. మృతుడు బాబాయి ఉపాధ్యాయుడు కావడంతో మృతదేహాన్ని చూసి ఆత్మహత్య కాదు, హత్య అంటూ అనుమానాలు వ్యక్తం చేశాడు. దీంతో శ్రీకాంత్ త్వరగా అంత్యక్రియలు పూర్తి చేయాలని, లేకపోతే పోస్ట్‌మార్టం అంటూ సమస్యలు సృష్టిస్తారని తన మామతో చెప్పాడు. ఆచారం ప్రకారం ఖననం చేయాల్సి ఉండగా, దహనం చేసి హడావుడిగా శ్రీకాంత్ హైదరాబాద్ వెళ్లిపోయాడు.

అనుమానాలు పెరగడంతో..

యశ్వంత్ మృతిపై కుటుంబ సభ్యులకు అనుమానాలు పెరగడంతో హైదరాబాద్‌కు వెళ్లి హాస్టల్ వాతావరణాన్ని పరిశీలించారు. అల్లుడు శ్రీకాంత్ పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు శ్రీకాంత్‌ను తమదైన శైలిలో విచారణ జరపడంతో నేరాన్ని అంగీకరించాడు. శ్రీకాంత్‌తో పాటు సుపారి గ్యాంగ్‌లోని ఇద్దరిని హైదరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ రోజు గదిలో ఉన్న యశ్వంత్ స్నేహితుడిని విచారించారు.

సీసీ కెమెరాల్లో ఆధారాలు

హత్య జరిగిన రోజు రాత్రి హాస్టల్ బయట హాస్టల్ వ్యాపార భాగస్వామి వాహనంలో శ్రీకాంత్ అటూ ఇటూ తిరగడం, హాస్టల్‌లో సీసీ కెమెరాల వైర్లను కత్తిరించడం, పక్కనే ఉన్న భవనాల్లోని సీసీ కెమెరాల్లో సుపారి గ్యాంగ్, శ్రీకాంత్ కదలికలకు సంబంధించిన వీడియోలు రికార్డయ్యాయి. దీంతో తమ బిడ్డను అల్లుడే పొట్టన పెట్టుకున్నాడని ప్రకాశం కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. తన సోదరుడిని హత్య చేయించిన భర్త కిరాతకం ఆధారాలతో దొరికిపోవడంతో భార్య అమూల్య తన మెడలో తాళిని తెంచి భర్త మొహంపై విసిరి కొట్టింది. బావమరిది ఒక్కడినే కాకుండా అత్త మామలను కూడా సుపారితో మట్టుపెట్టాలనే కుట్రలు చేశాడని మద్దసాని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

■ఒకే సం॥లో Inter, 10th పాస్. దూర విద్య ద్వారా B.A, B.Com, B.Sc, BBA, M.A, M.com, M.Sc, MSW, MBA, MCA, B.LiSc, M.LiSc. Cont: శ్రీ భారతి. NLR. Cell : 94415 53070. [NA-6584]

■రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D & B-ఫార్మసీ, B.Ed, B.P.Ed,MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. 4 నెల్లలో పరీక్షలు. 8866977112, 339 [HA-15202]

DIRECT FINAL YEAR

■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-2287]

■10th, Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, B.Lis, MA, M.Com, M.Sc, MCA, MBA, , M.Lis, Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D., BNYS, BPT, 9030030125. [T-2288]

REAL ESTATE

■Building Contractors who can Invest for Construction upto 2nd Floor (750 Sqft Plinth) for Appartments in and Arround Tirupati. 90630 76779. [T-2293]

■నారాయణ హాస్పిటల్ దగ్గర 2BHK, పార్థసారథి ప్లాట్-17,జనచైతన్య ప్లాట్-10A, గుండ్లపాలెం రోడ్ బిట్, సత్యంజీ A-బ్లాక్‌లో-50, మోదరన్ లేఅవుట్‌లో ప్లాట్-20A. సంప్ర: 9866410052. [N-1249394]

■స్థలాలు,పొలాలు, ఇళ్లు ఎలాంటి ప్రాపర్టీస్ అయినా కొనదలచిన వారు సంప్రదించండి. Star Properties, Nellore. Contact: 90140 03006, 91602 00300. [NA-2895]

FLAT FOR SALE

■ 1000/1325 sft/1685 sft/2000 sft/ 4000 sft Flats for Sale @ Discounted Price. Hanuman Junction, Harinath Puram and gomathi Nagar, Nellore. #Cementx 99899 26090 [C-800066]

■నెల్లూరు - ముత్తుకూరు రోడ్డు, పార్థసారథి నగర్ లో తూర్పు ఫేసింగ్, ఫుల్ ఉడ్‌వర్క్ గల 2 BHK Flat (1100 Sft) అన్ని వసతులతో అమ్మబడును. సెల్ : 91002 95397. [NA-23703]

■ముత్తుకూరురోడ్డు,సిల్వర్‌ఓక్స్ స్కూల్ సమీపంలోZenexVisionకాలేజ్, శ్రీచైతన్య ఇంటర్‌నేషనల్ స్కూల్ దగ్గర 2BHK New Flats అమ్మకమునకు కలదు. సంప్ర: 99890 60890, 76608 34505. [NA-23752]

■నెల్లూరు ధనలక్ష్మీపురం, బొల్లినేని నర్సింగ్ కాలేజీ దగ్గర మెయిన్ రోడ్డులోని నూతన అపార్ట్‌మెంట్‌లో 100% వాస్తుతో 2BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీ టూ ఆక్యుపై. 9959243663 [G-162]

■నెల్లూరు, బి.వి.నగర్, సంఘమిత్ర స్కూలు ఎదురుగా, ఆధునిక వసతులతో NUDA మరియు AP RERA నిబంధనలను అనుసరించి గృహ ప్రవేశమునకు సిద్ధముగా ఉన్న Sanghamitra Homes Apartment నందు 2BHK Flats అమ్మకమునకు కలవు. సంప్రదించండి : 99593 90066, 92472 56585, 94933 09777. [NA-23719]

FOR SALE

■ధనలక్ష్మీపురం, సహజ లేఔట్ ప్లాట్ నెం. 195 తూర్పు వాకిలి 33 1/2 అంకణాల స్థలం అమ్మబడును. ఫోన్: 9010403364. [HA-23724]

■అల్లూరు పాత బస్టాండ్ దగ్గర బేస్మెంట్ వరకు కట్టబడిన 9.5 అం॥ ఇల్లు 10 లక్షలకే అమ్మబడును. ఫోన్: 9866317398 [HA-22785]

■కొత్త మినగల్లు, బుచ్చి మండలం, ఇళ్ళ మధ్యలో 60 అం॥ ఈస్ట్ ఫేస్ ఖాళీ స్థలం అమ్మబడును. ఫోన్: 9866317398 [HA-22791]

HOUSE FOR SALE

■నెల్లూరు టౌన్ రంగనాయకులపేట లో 3 ఫ్లోర్స్ ఇల్లు అమ్మకానికి కలదు. ఫోన్: 9010771444 [HA-04309]

■నెల్లూరు,బోసుబొమ్మ,ABMకాంపౌండ్‌లో క్లియర్ టైటిల్ కల 30 అం॥ స్థలంలో 17 అం॥ ఇల్లు స్థలం ధరకే అమ్మకం (మొత్తంగా కాని విడిగా కాని). సంప్రదించండి: 96183 35995. [NA-2708]

PLOT FOR SALE

■Srihari Nagar, West Facing 36 Ankanams Plot For Sale. For More Details Contact: 9848267839. [NA-12]

■నెల్లూరు రైల్వేస్టేషన్ 9కి.మీ దూరంలో నరుకూరు సెంటర్కు దగ్గరలో అంకణం 90వేలకే NUDA Approved ప్లాట్లు అమ్మబడును. బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. 6281411178, 9121452347. [NA-6593]

■పొదలకూరురోడ్డు తెలుగు గంగ ఆఫీస్ ఎదురు DTCP అప్రూవ్ 60 అడుగుల రోడ్డు, తూర్పుఫేస్ ఇళ్ళ మధ్య 42అం॥ లేదా విడిగా 14అం॥ ప్లాట్ అంకణం రేటు:1,89,000/-.NCP :81868 80088. [NA-23720]

■నెల్లూరు ఎయిర్ పోర్టుకు దగ్గరలో 18.5 అం॥ల స్థలం కేవలం 6 1/2 లక్షలు మాత్రమే. వెంచర్ చుట్టూ ఇండస్ట్రీస్ అభివృద్ధి చెందినవి. సంప్రదించండి : 98664 35396, 76037 90079. [NA-725]

LEASE / RENT

■గోడౌన్ లీజుకు కలదు: హరనాథపురం NH-5 దగ్గరలో 7200 Sqft 4 డోర్లతో ఏ రకమైన వస్తువులు భద్రపరుచుటకు బాడుగకు కలదు. సెల్ : 98489 20567, 94909 59859. [NA-6560]

TO-LET

■Doctor Consultation Rooms / Office Rooms available at Mogarala Complex, Pogathota, Near Sunday Market. For More Details Contact: 7995957489. [NA-13]

■Double Bed Room Flat Available For Rent in 2nd Floor & 3 Shop Rooms Available Beside LM Showroom at Nellore Kapu Street. Ph:9502376721, 7013508012. [NA-11110]

■నెల్లూరు కాపు వీధిలో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ రెండవ ఫ్లోర్ నందు కలదు. మూడు షాపు రూమ్స్ LM షోరూం ప్రక్కన కలవు. సంప్రదించండి.9502376721, 7013508012. [NA-11109]

■గోడౌన్‌లకు - నెల్లూరు హైవేకు దగ్గరలో చింతారెడ్డిపాళెం మరియు కనుపర్తిపాడు దగ్గర మీకు కావలసిన విధంగా గోడౌన్ కట్టించి / ఖాళీ స్థలము బాడుగకు ఇవ్వబడును. 8985583309. [NA-677]

■వేదాయపాళెంలో రైల్వేస్టేషన్ దగ్గర తూర్పు వాకిలి, 1000Sft కట్టబడిన సెమీ ఇండిపెండెంట్ 2BHK ఫ్లాట్ గ్రౌండ్‌ఫ్లోర్, లిఫ్ట్, CC కెమెరాలతో అద్దెకు కలదు. అద్దె.8500+మెయింటెనెన్స్ 800. 94444 43590. [NA-23758]

SERVICES

■బుజ్జీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి: 2347011. [NA-5426]

■ మినీ డీలర్ గా మీ ఊరిలోనే, మీ ఇంటి నుండే తక్కువ పెట్టుబడితో LED లైట్స్ కొరకు డీలర్ గా పని చేయండి. మండలాల వారీగా మినీ స్టోర్స్ కావలెను. 7386850369. [A-1347]

BUSINESS OFFER

■Hubertus మెడికల్ ప్రొడక్ట్స్ ప్రై Ltd కంపెనీ యొక్క Nitrile Gloves అమ్ముటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 93980 31412 / 77802 21051 [B-4435]

SALES & SERVICES

■కంగన్ వాటర్ మిషన్స్ కొనదలచిన వారు, వాటర్ మిషన్స్ ఈ సర్వీసులు, రిపేర్లు, కొత్త మిషన్స్ Installation కొరకు సంప్రదించండి. సెల్ : 99594 66597, 90003 40430. [NA-23692]

FOR SALE

■Running Manufacturing Business (Plastic Tanks) for Sale with Monthly Profit of 5 Lakh with complete Machinery, Manpower and Marketing Network. Sale value Rs 2 Crore. Site / Shed for Lease only. Whatsapp Naveen @ 8019742177. [T-418]

WANTED

■Wanted Andromeda Tele & Sales Executives for Loans and Venues, Sales Managers & OPC executives for Loans and Venues. 9182826279, 8374598820. [NA-11105]

■Wanted Bank Field Verification Executive : Nellore Town, Muthukur, Field Experience Collection Field Contact: 9059892362, 7981801911. [NA-6591]

■Wanted Teachers for EVS, English in Primary Sections and Hindi, Biology in Higher Sections. Sage School, Kakupalli. Cell : 91105 72349, 93924 31909. [NA-11108]

■ Ladies-PRO Wanted for Marketing of Plots & Apartments in & arround Tirupati, Food, Accommodation provided, Office Staff also Wanted. ✆ 950 299 3767. [T-2294]

■ Data Entry / Comp operator wanted. Salary 7000. Qualification: Degree, B.Tech. Phone: 8074838188 [WB-23802]

■Vacancies at Naj Jewellery Pvt Ltd, A unit of New Andhra Jewellery,Require M/F for Showroom Sales Executive, Office Executive, Computer operator & Cashier. Salary (All Category 20-30k including incentive), & housekeeping based on performance, PF & ESI Apply, Walk-In-Interview at 11 Am to 1 PM on 17th(Tue) & 20th(fri) September. Work place - Nellore. Cont 88850 91323. [NA-4053]

■నెల్లూరు సిటీ అమెజాన్ నందు పని చేయుటకు యువకులు కావలెను. నైట్ డ్యూటీ బాయ్స్ జీతం 12000 & డెలివరీ బాయ్స్ జీతం 15000 నుండి 25000. సంప్ర: 8790106256, 7989685197. [NA-23726]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ పురుషులు కావలెను. Qul:10th-డిగ్రీ, Sal:20k-30k మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 9030612463 [G-9036]

■నెల్లూరులోని ప్రముఖ దంత వైద్యశాలలో పని చేయుటకు అనుభవం కలిగిన చైర్ అసిస్టెంట్స్ కావలెను. సంప్రదించండి: 86888 03331. [N-1253713]

■CBSC IX Class కు ఇంటి వద్ద ట్యూషన్ చెప్పుటకు లేడీ టీచర్ కావలెను. వివరములకు సంప్రదించండి: 99895 98550. [NA-23765]

■నెల్లూరు AP Juice Point నందు పని చేయుటకు Helpers కావలెను.జీతం: 10వేలు. వివరములకు సంప్రదించండి: 7569572169. [N-1253717]

■కారు డ్రైవర్ (పెండ్లి అయిన వారు) కావలెను. ఫ్యామిలీకి ఉచిత వసతి మరియు మంచి జీతం ఇవ్వబడును.30 నుండి 40సం॥లోపు వయస్సు కలవారు సంప్రదించండి: 99636 44455. [NA-732]

■ఆసియా మొబైల్స్ యాక్సెసరీస్ షాపు నందు (లస్సీసెంటర్,ట్రంకురోడ్డు దగ్గర)పని చేయుటకు సేల్స్‌గర్ల్స్ కావలెను. విద్యార్హత : ఇంటర్ or 10th పాస్, మంచి జీతం. సంప్ర: 93471 10899. [NA-728]

■మా ఆఫీసు నందు అర్జంటుగా పని చేయుటకు రిక్రూటర్స్ కావలెను. Exp. 3 to 5 Yrs, Qlf: Degree to P.G (9AM to 5PM) ఆకర్షణీయమైన జీతం. వివరములకు సంప్రదించండి: 94930 27149. [NA-2894]

■మా హాస్పిటల్ నందు పని చేయుటకు ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు కావలెను. అర్హత:10th or Inter. జీతం: 8500 రూపాయలు. వివరములకు సంప్రదించండి: 95059 90009. [NA-6595]

■లేడీస్/మడిదార్ సెక్షన్ నందు అనుభవం కలిగిన సేల్స్‌ఉమెన్ కావలెను. జీతం: 15000/- నుండి 20,000/- ఇవ్వబడును. PF + ESI సౌకర్యం కలదు. నెల్లూరు. సంప్ర: 72072 16530. [NA-23757]

■ఫిజియో డా॥ రమణి, BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు, ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా కావలెను. మధురా స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం2వ వీధి,నెల్లూరు.92464 65433. [NA-23704]

■బాయ్స్‌హెల్పర్స్,సేల్స్‌మెన్స్, సేల్స్‌గర్ల్స్, అకౌంట్స్ సెక్షన్‌కు లేడీస్ కావలెను. టైలర్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 93926 95940, 93986 44232. [NA-23759]

■మా ఆఫీసులో పని చేయుటకు స్టాఫ్ కావలెను. CSC మీ సేవ, ఆన్‌లైన్ సర్వీసెస్‌లో అనుభవం కలిగిన వారు అడ్రస్ : చిల్డ్రన్స్ పార్క్, Opp: Dhanwin. సంప్ర: 8686159611, 9030715649. [NA-23764]

■నెల్లూరులోని ప్రముఖ హోటల్‌లో పని చేయుటకు రిసెప్షనిస్ట్, రూం బాయ్స్, సెక్యూరిటీ కావలెను. అనుభవం కలవారికి తగిన జీతం. సెల్: 9866722843, 0861-2327040. [NA-6594]

■నెల్లూరు మాగుంట లేఅవుట్ క్లాసిక్ మార్కెటింగ్ టైల్స్ & శానిటరీ వేర్ షోరూంలో వర్క్ చేయుటకు యువతి/యువకులు కావలెను& డెలివరీ బాయ్స్ కావలెను.Qlf: ఇంటర్,డిగ్రీ. సెల్: 94912 71139. [NA-23705]

■నెల్లూరు, హరనాథపురం మెయిన్ రోడ్ లో AMR పెట్రోల్ బంకు నందు నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు యువకులు కావలెను. జీతం: 13,000/-. సంప్రదించండి: 89852 64143, 94947 97343. [NA-6590]

■నెల్లూరు బోసుబొమ్మ దగ్గర గల RKT పెట్రోలు బంకులో పని చేయుటకు యువతి, యువకులు కావలెను. వివరములకు సంప్రదించండి: 95501 89885. [NA-6585]

■బిజినెస్ కాల్ సెంటర్ నందు పని చేయుటకు అనుభవం కలిగిన లేడీ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ కూడా ఇవ్వబడును.VRC,నెల్లూరు.సెల్:93983 81768. [NA-6586]

■లోటస్ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవము గల ANM, GNM, B.Sc నర్సింగ్ మరియు ఆపరేషన్ థియేటర్ స్టాఫ్ & వార్డు బాయ్స్ కావలెను. సంప్ర: 91212 82909. [NA-667]

■నెల్లూరు 10 నియోజకవర్గాల వారిగా ట్యాబ్ ఆపరేటర్లు కావలెను. జీతం: 9,000/- వివరాలకు సంప్రదించండి: 90595 01180, 94415 97277. [NA-6596]

■ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్, నెట్‌వర్క్ అనుభవంగలవారికి అద్భుతమైన అవకాశం. అనుభవం లేని వారు కూడా సంప్రదించవచ్చు. నెట్‌వర్క్ చరిత్రలో ICONIC. ✆ : 93962 06006 [V- 823827]

■ ప్రముఖ కాలేజీలో రొయ్యలు, పామాయిల్, టైల్స్, కాఫీ, పాలపాడి కంపెనీలలో సూపర్‌వైజర్స్, స్టోర్ ఇన్‌ఛార్జ్, డ్రైవర్స్, ITI, Dip. All, కా॥ రూం + భో + PF, ESI, జీ: 18-32 వేలు. ✆ 85004 40979 [B-190839]

■ కష్టపెట్టని కాడుVIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట వారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15-40 వేలు, ఫ్రీ రూమ్+భోజనం.HYD. 9182260297. [HA-98453]

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను,పేషెంట్స్‌ను,వంటపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ : 18K. Ph: 9640528899, 9640648899 [H-796196]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.